02ATP27_02ATP27.qxd 31-03-2023 PM 11:38 Page 1



## ఘనంగా సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్టాపన



సరస్వతి దేవి విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం



సరస్వతి దేవిని ప్రతిష్టించిన దృశ్యం

**బొమ్మనహాళ్, మార్చి 31 ప్రభాతవార్త** : మండల పరిధిలోని నేమకల్లు గ్రామంలోగల జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రాథమిక పాఠశాల ఆవరణలో శుక్రవారం సరస్వతి దేవి విగ్రహాన్ని ఘనంగా గ్రామ పెద్దలు, గ్రామస్తులు సమక్షంలో ప్రతిష్టించారు. అనంతరం సరస్వతి దేవి విగ్రహాన్ని ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద మంత్రాలతో విగ్రహప్రతిష్ట చేసినట్లు అర్చకులు అనిల్ స్వామి తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రదానోపాధ్యాయురాలు మహబూబాబేగం, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిత కుమారిలు మాట్లాడుతూ.. సరస్వతి దేవి విగ్రహాన్ని గ్రామ సర్పంచు పరమేశ్వర అందించారన్నారు. మాజీ ఎంపిటిసి తులసమ్మ పూజల్లో పాల్గొన్న అందరికీ అన్నదానం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. సరస్వతి విగ్రహ ప్రతిష్ట చేయడం, శుభదాయకమని విద్యపట్ల ప్రజలకు ఉన్న మమకారం 10 శాతం పెరిగిందని, గ్రామస్తులు కొనియాడారు. విగ్రహాన్ని నేమకల్లు ఆంజినేయస్వామి ఆలయం వద్ద నుంచి ఊరేగింపుగా గ్రామస్తులు అందరూ కలిసి తీసుకుని వచ్చి ఈ కార్యక్రమానికి సహకరించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉపాధ్యాయులు బాషా, నాగేంద్ర, నాగరాజు, గోపాల్, వరప్రసాద్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మౌనిక, శాంతి, ప్రశాంత్, రవికుమార్, అశ్విని, సంజయ్‌కుమార్, జిల్లా పరిషత్ స్కూల్ కమిటీ చైర్మన్ రమేష్, ప్రాథమిక పాఠశాల కమిటీ చైర్మన్ మహేంద్ర, ఆంజినేయస్వామి దేవాలయం కమిటీచైర్మన్ రామాంజినేయులు, మాజీ ధర్మకర్త వన్నూరుస్వామి, ఎంపిటిసి చిక్కన్న, వైస్ సర్పంచు చిక్కన్న, గ్రామస్తులు గంగాధర, జగన్ పాల్గొన్నారు.

## దేవగిరి పాత ఊరికి నీటి కటకట

**- గ్రామంలో ఒకే ఒక శ్రీరామిరెడ్డి నీటి ట్యాంకు**

**- కొళాయి వద్ద దుర్గంధం వెదజల్లుతోంది**



శ్రీరామిరెడ్డి కొళాయి వద్ద దుర్గంధం

**బొమ్మనహాళ్, మార్చి 31 ప్రభాతవార్త** : మండల పరిధిలోని దేవగిరి గ్రామంలో గత నాలుగు రోజులుగా మంచి నీరు లేవని గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలోగల ఈశ్వర్ ఆలయం వద్ద ఉన్న మోటరు కాలిపోవడంతో గ్రామంలోని పాత ఊరికి నాలుగు రోజులుగా తాగునీరు లేవని ఇది అధికారుల నిర్లక్ష్యమా, పాలకుల నిర్లక్ష్యమా అని వారు ఆరోపించారు. గ్రామంలో శ్రీరామిరెడ్డి నీటి ట్యాంకు ఒక్కటే ఉందని గ్రామ ప్రజలందరూ శ్రీరామిరెడ్డి ట్యాంకు వద్దకు వెళ్లి తాగునీరు తీసుకురావాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గ్రామ ప్రజలందరూ ఒకే ట్యాంకుపై ఆధారపడటంతో అక్కడ రద్దీగా మారి నీరు వృథాగా మారి చుట్టుపక్కల దుర్గం వెదజల్లుతోందని, పంచాయితీ అధికారు లు గ్రామంలో కనీసం బ్లీచింగ్ పౌడర్ వేయించక పోవడం చాలా విడ్డూరం గాఉందని వారు ఆరోపించారు. ప్రభుత్వం మాత్రం వేసవిలో గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలని చెబుతున్నా ఇక్కడి అధికారులు, పాలకులు మాత్రంచూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని వేసవిలో మంచి నీటి కోసం వెళ్లి వృద్ధులు, చిన్న పిల్లలు స్పృహ కోల్పోయిన సందర్భాలు కూడా ఉన్నాయని, కనీసం ఇప్పటికైనా మోటారు రిపేరీ చేయించి దేవగిరి పాత ఊరు ప్రజలను కాపాడాలని వారు కోరుతున్నారు. పై విషయమై ఇఒ పిఆర్‌డిని వివరణ కోరగా మోటరు కాలిన మాట వాస్తవేనని శనివారం లోపు రిపేరీ చేయించి పాత ఊరు ప్రజలకు నీరు అందిస్తామని తెలిపారు.

## వివాహ కార్యక్రమానికి హాజరైన ఉన్నం మారుతి చౌదరి



నూతన వధువరులతో ఉన్నం మారుతిచౌదరి

**కళ్యాణదుర్గం టౌన్, మార్చి 31 ప్రభాతవార్త** : మాజీ శాసనసభ్యురాలు కుమారి శారదాం బ మేనకోడలు టీడీపీ నాయకుడు ఓబులరాజు ఆహ్వానం మేరకు సుబ్రహ్మణేశ్వర స్వామి క ళ్యాణ మండపంలో ఆయన కుమార్తె పూజిత వెడ్స్ కన్నయ్యల వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు డాక్టర్ ఉన్నం మారుతి చౌదరి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్ ఆర్జి శివశంకర్, మండల పార్టీ అధ్యక్షులు గోళ్ల వెంకటేషులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని శ్రీనివాసులురెడ్డి, దురదకుంట సర్పంచు గరికపాటి సురేష్, నరసాపురం మురళీ, మల్లిపల్లి నారాయణ, దొడగట్ట కొండన్న, చంద్రమోహన్, ఇటుకల రామాంజినేయులు, కునే సాయినాథ్, శివకుమార్, చల్లా కిషోర్ పాల్గొన్నారు.

## ఎమ్మార్పిఎస్ అనంతపురం ఉమ్మడి జిల్లాల ముఖ్య నాయకుల సమావేశం



మాట్లాడుతున్న ఎమ్మార్పిఎస్ నేతలు

**శెట్టూరు, మార్చి 31 ప్రభాతవార్త** : ఎస్.బాబు వర్గం ఆర్‌జే ప్రకాష్ మాదిగ నాయకత్వంలో అనంతపురం జిల్లా అధ్యక్షులు ఉరవకొండ రాజు మాదిగ, సత్యసాయి పుట్టపర్తి జిల్లా అధ్యక్షులు గంగాద్రి మాదిగ ఆదేశాల మేరకు, శుక్రవారం శెట్టూరు మండల కేంద్రంలో ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు చింతరపల్లి గౌరయ్య మాదిగ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పిఎస్ అనంతపురం జిల్లా (పుట్టపర్తి) ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షులు టైగర్ వన్నూరుస్వామి మాదిగ హాజరై మాట్లాడుతూ.. ఏప్రిల్ 4న శనివారం ఉదయం 11 గంటలకు ప్రెస్ క్లబ్ అనంతపురంలో ఏర్పాటు చేయు సమావేశానికి ఎమ్మార్పిఎస్ అనంతపురం జిల్లా (సత్యసాయి పుట్టపర్తి) ఉమ్మడి జిల్లాల జిల్లాస్థాయి ముఖ్య నాయకులు, పార్లమెంట్ స్థాయి ముఖ్య నాయకులు, నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు, కార్యవర్గ సభ్యులు మండల అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు ముఖ్య నాయకులు మహిళ నాయకురాళ్లు తప్పక నెరవేరుస్తామని, పత్రికా ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పిఎస్ కళ్యాణదుర్గం నియోజకవర్గ అధ్యక్షులు కుందుర్పి లక్ష్మణమూర్తి మాదిగ, చింతరపల్లి మాజీ సర్పంచు బాబురావు, మల్లెల నారాయణ, దాదా కలందర్, శివన్న, కైరేవు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీరంగనాథస్వామి రథోత్సవం



రథోత్సవం దృశ్యం

**బ్రహ్మసముద్రం మార్చి 31 ప్రభాతవార్త** మండలంలోని వేపులపర్తిలో వెలిసిన శ్రీ లక్ష్మీరంగనాథ స్వామి రథోత్సవంను శుక్రవారం కన్నులపండుగగా నిర్వమించారు. అలయ అర్చకుల మంత్రాలమధ్య స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పల్లకిలో భక్తులకు దర్శనమిచ్చిన అనంతరం బారిజన సందోహంమధ్య అలయ ధర్మకర్త ఈశ్వరప్ప, కమిటీ సభ్యులు గ్రామపెద్దల సమక్షంలో స్వామివారి రథోత్సవం నిర ఒహించారు కోరిన కోర్కెలు తీర్చేకొంగుబంగారంగా కొలిచే దైవం సన్నిధిలో అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా యస్ఐపరశురాముడు బందోబస్తునిర్వహించారు. జాతరలో ఎవరికైన ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా హెల్త్‌సిబ్బంది మెడికల్‌క్యాంప్ నిర్వహించారు.

## చేంజ్‌ఫర్ సొసైటీ టీం ఆధ్వర్యంలో అన్నదానం



అన్నదానం చేస్తున్న దృశ్యం

**బ్రహ్మసముద్రం మార్చి 31 ప్రభాతవార్త,** : మండలంలోని వేపులపర్తి గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీరంగనాథస్వామి రతోత్సవం సందర్బంగా వచ్చిన భక్తులకు నద్యాల శాతిరాం హాస్పెటల్ ఇంచార్జ్ తిప్పేస్వామి, గౌని ప్రభాకర్‌రెడ్డి, అనంతరెడ్డి, చేంజ్‌ఫర్ సొసైటి టీం సభ్యులు చన్నమల్లప్ప, కేపిదొడ్డి మంజునాథ, పూలకుంట దివాకర్, కలుగోడు అర్‌యంపి డాక్టర్ అంజి, కుందుర్పి టీం భాస్కర్, హేమంత్, రాజు, మహిళా సభ్యులు అనూష, అనిత, రోజా, భారతి తదితరులు రతోత్సవంకు వచ్చిన భక్తులకు అన్నదానం, ఎండలకు చల్లటి మజ్జిగను భక్తులకు అందించారు.

## పేకాటరాయుళ్లు అరెస్ట్ రూ.81,500 వేలు స్వాధీనం

**లేపాక్షి, మార్చి 31 ప్రభాతవార్త**

మండలంలోని మైదుగోళం గ్రామ సమీపంలో పేకాట స్థావరాలపై శుక్రవారం పోలీసులు దాడులు నిర్వహించి 8 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 81 వేల 500 రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు లేపాక్షి ఎస్ఐ మునీర్‌అహ్మద్ తెలిపారు. వీరిని కోర్టులో హాజరుపరిచినట్లు ఎస్ఐ తెలిపారు. పేకాట ఆడుతున్న వారిలో వైసిపి నాయకుడు వున్నాడు.

## మరో 30 ఏళ్లు జగన్ సిఎంగా ఉండాలి

**- ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్**

**హిందూపురం టౌన్, మార్చి 31 ప్రభాతవార్త**

మరో 30 ఏళ్లు జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా వుండాలని హిందూపురం నియోజకవర్గం ఇన్‌చార్జ్, ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ అన్నారు. శుక్రవారం వైఎస్‌ఆర్ ఆసరా మూడవ విడత కార్యక్రమంలో ఎంఎల్‌సి పాల్గొని మహిళలకు 6.32 కోట్ల మెగా చెక్కును అందచేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి మాట్లాడుతూ జగన్ ప్రతిపక్షనాయకునిగా వున్నప్పుడు పాదయాత్ర చేపట్టి నాడు తెలుసుకున్న సమస్యలను అధికారంలోకి రాగానే నెరవేరుస్తున్నారన్నారు. రాష్ట్రంలోని అక్కచెల్లెమ్మల ముఖంలో చిరునవ్వులు చూడాలన్నదే జగన్ లక్ష్యమని, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు వైకాపా ప్రభుత్వం ఎన్నో పథకాలు తీసుకొచ్చిందన్నారు. వైకాపా ప్రభుత్వం ఏర్పడిన నాలుగుసంవత్సరాల కాలంలో అన్ని వర్గాల వారు అభివృద్ధి చెందారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, వైకాపా శ్రేణులు, డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## న్యాయవాదుల నూతన కార్యవర్గం ఎంపిక

**హిందూపురం, మార్చి 31 ప్రభాతవార్త** :

హిందూపురం న్యాయవాదుల నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎంపికచేశారు. ఎన్నికలపరిశీలకులు రామనాథంశాస్త్రి ఆధ్వర్యంలో అధ్యక్షులుగా నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా ఇదయతుల్లా, ఉపాధ్యక్షులుగా గోపాల్, వన్నూరప్ప, కోశాధికారిగా సిద్ధు, సంయుక్త కార్యదర్శులుగా రకీబ్, వెంకటేశ్వరరావు, గ్రంథాలయ ఇన్‌చార్జ్‌గా మురళి, మహిళా ప్రతినిధిగా కళావతి, ఇతర సభ్యులను ఎన్నుకున్నారు. ఎన్నికైన వారికి న్యాయవాదులు పూలమాలలు వేసి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.

## హత్య కేసులో ఒకరికి జీవిత ఖైదు

**- దర్యాప్తు అధికారి, ఏపిపి కోర్టు కానిస్టేబుళ్లు అభినందించిన జిల్లా ఎస్పీ**

**రాయదుర్గం, మార్చి 31 ప్రభాతవార్త** : రాయదుర్గం పోలీసు స్టేషన్ పరిధిలో 20 నెలల కిందట జరిగిన హత్య కేసులో ఒకరికి జీవిత ఖైదు , రూ. 1000 లు జరిమానా విధిస్తూ అనంతపురం 7వ అదనపు జిల్లా జడ్జి కోర్టు జడ్జి తిరుమలరావు తీర్పు వెలువరించారు. వివరాలు ఇలా.. మల్కాపురం గ్రామానికి చెందిన గోపాల్ 2021 జూన్ 7వ తేదీ హత్యకు గురైయ్యాడు. మద్యం సేవించి విషయంలో గోపాల్ శ్రీనిఆవసులు మధ్య ఆరంభమైన గొడ హత్య వరకు దారి తీసింది. ఈ ఘటనపై క్రైం : 279 2021 ఎస్సీ నెం: 326- 2022 యూఎస్ 302 ఐపిఎస్ కేసు నమోదు చేశారు. అప్పటి సిఐ ఈరన్న ఈ కేసును అనిన కోణాలో దర్యాప్తు చేపట్టి సమగ్ర నివేదికను కోర్టుకు సమర్పించారు. దీనిపై అన్ని కోణాల్లో విచారించిన అనంతపురం 7వ అదనపు జిల్లా జడ్పిటి కోర్టు జడ్జి తిరుమలరావు ఈ కేసులో నిందితుడైన అదే గ్రామానికి చెందిన శ్రీనివాసులకు జీవిత ఖైదు రూ. వెయ్యి లు జరిమానా విధించారు. ఈ కేసు సమగ్రంగా దర్యాప్తు చేసిన సిఐ ఈరన్నను ఏపిపి నాగరాజు బాబు, కోర్టు కానిస్టేబుల్ కళ్యాణదుర్గం కోర్టు కానిస్టేబుల్ కృష్ణమోహన్ లను ఈ కేసులో నిందితుడిని, సాక్ష్యాలను ప్రాపర్‌గా కోర్టు ముందు హాజరు పర్చి తీర్పు వెలువడేందుకు కృషి చేసిన కళ్యాణదుర్గం డిఎస్పీ బి. శ్రీనివాసులు జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కిరప్ప అభినందనులు తెలియజేశారు.

## వైసిపి రౌడీయిజం నశించాలి

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు జిఎం శేఖర్**



జిఎం శేఖర్

**గోరంట్ల, మార్చి 31 ప్రభాతవార్త** : అమరావతి రైతులు 1200 రోజుల దీక్షకు సంఘీభావం తెలిపి తిరిగి వస్తున్న సమయంలో బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్ కారుపై అమరావతిలోని వైసిపి గుండాలు చేసిన దాడి హేయమైనచర్యని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిఎం శేఖర్ వైసిపి ప్రభుత్వాన్ని శుక్రవారం విమర్శించారు. వైసిపి రాష్ట్ర రాజకీయాల్లో రౌడీయిజాన్ని ప్రోత్సహిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ కేంద్రంలో అధికారంలో వున్న ఒక జాతీయ కార్యదర్శిపైనే ఈ విధంగా దాడికి పాల్పడడం చూస్తుంటే రాష్ట్రం పూర్తిగా గుండాల రాజ్యంగా మారిందని, ఇక సామాన్య ప్రజల మాన ప్రాణాలకు రక్షణ ఎక్కడ వుంటుందన్నారు. ప్రశాంతమైన ఆంధ్రప్రదేశ్‌ను రౌడీ రాజ్యంగా చేయాలని వైసిపి వాళ్లు చూస్తున్నారన్నారు. ఈ చర్యని బిజెపి తీవ్రంగా ఖండిస్తోందని, దీనికి తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడిలో పాల్గొన్న వారు ఎంతటి వారైనా దీని వెనుక ఎవరున్నారనే విషయాన్ని వెంటనే విచారించి చర్యలు తీసుకోవాలని బిజెపి పార్టీ డిమాండ్ చేస్తోందని ఆయన పేర్కొన్నారు.

## పీఏబీఆర్‌వద్ద ప్రధాన తాగునీటి పైప్‌లైన్‌కు మరమ్మతులు

**- నేటికి పూర్తీ అవుతాయన్న ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ అంజుమన్ సఫ్రీన్**



పీఏబీఆర్‌వద్ద పైప్‌లైన్ మరమ్మతులకు గురైన దృశ్యం

**ఉరవకొండ, మార్చి 31 ప్రభాతవార్త** : పీఏబీఆర్ డ్యాంగల శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం పంప్‌రూమ్ వద్ద ప్రధాన తాగునీటి పైప్‌లైన్ మరమ్మతు పనులను ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చేపట్టడం ద్వారా ఉరవకొండకు డ్యాం నుండి నీటి సరఫరా నిలిచిపోయింది. ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ అంజుమన్ సఫ్రీన్ మాట్లాడుతూ మరమ్మతు పనులు శనివారం సాయంత్రానికి పూర్తీ కావచ్చునని ఆ తరువాతే నీటి పంపింగ్ మొదలవుతుందన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి సహకరించాలని ఆమె కోరారు.

## రాయంపల్లిలో విషపు ఆహారంతిని 5 ఎనుముల మృతి

**-ఇన్సూరెన్స్ స్కీమ్ కూడా లేకపోవడంతో లబోదిబోమంటున్న రైతులు**



మృతి చెందిన పశువులు

**ఉరవకొండ, మార్చి 31 ప్రభాతవార్త** : మండల పరిధిలోని రాయంపల్లి గ్రామంలో విషపు ఆహారంతిని గ్రామానికి చెందిన రైతు కర్రెప్పకు చెందిన 3 ఎనుములు, పర్వతరెడ్డి, ఎర్రిస్వామికు చెందిన రెండు ఎనుములు మృత్యువాత పడ్డాయి. రెండు రోజుల క్రితం ఆహారం కోసం వెళ్లిన ఎనుములను తిరిగి రాకపోవడంతో రైతులు వాటికోసం వెతకగా వాటి మృతదేహాలను ఊరిబయటి వంక నీటిలో కనుగొన్నారు. ఎనుములు పురుగుల మందు కొట్టిన మొక్కజొన్న చేనులో మేయడంతోనే మృతి చెందినట్లు గుర్తించారు. ఈ విషయమై పశుసంవర్ధకశాఖ అధికారులకు సమాచారం అందించగా శుక్రవారం పశు వైద్యుడు గ్రామానికి వెళ్లి మృతి చెందిన పశువులను పరిశీలించారు. ఇదివరకు పశువులకు ప్రత్యేక ఇన్సూరెన్స్ స్కీమ్ ఉండేదని ఆ సీ ౦్కమ్ గత డిసెంబర్‌లోనే రద్దు కావడంతో మృతి చెందిన ఎనుములకు పరిహారం కూడా దక్కని పరిస్థితులు ఏర్పడగా బాధిత రైతులు లబోదిబోమంటున్నారు. పరిహారం అందించి ఆదుకోవాలని కోరుతూ ఎంపీడీఓతోపాటు జిల్లా కలెక్టర్‌కు బాధిత రైతులు విన్నవిస్తున్నారు.

## సీపీఐ కార్యాలయంలో ఘనంగా ఛాయాపురం రంగన్న వర్ధంతి

**-ఘనంగా నివాళులర్పించి సేవలను కొనియాడిన నాయకులు**



ఛాయాపురం రంగన్న చిప్రటానికి నివాళురల్పిస్తున్న సీపీఐ నాయకులు, కార్యకర్తలు

**ఉరవకొండ, మార్చి 31 ప్రభాతవార్త** : పట్టణంలోని భాతర కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం (ఐదుకల్లు సదాశివన్ భవన్)లో శుక్రవారం కమ్యూనిస్టు దివంగత నేత ఛాయాపురం తమ్మినేని రంగన్న 5వ వర్ధంతి ఘనంగా జరిగింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు రంగన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగన్న ఉరవకొండ ప్రాంతంలో పేద ప్రజలు, రైతులు, రైతు కూలీల పక్షాణ, వారి సమస్యల పరిష్కారానికి ఎన్నో పోరాటాలు చేశారన్నారు. నేటితరం కమ్యూనిస్టులు ఆయన ఆశయాలు కొనసాగించడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు ఎస్.శివన్న, రామాంజినేయులు, రంగన్న తనయుడు రాజశేఖర్, తాలుకా కార్యదర్శి జె.మల్లికార్జున, సహాయ కార్యదర్శి కె.మనోహర్, ఏఐటీయుసీ తాలుకా అధ్యక్షులు కె.చెంద్రాయుడు, పార్టీ ఉరవకొండ, వజ్రకరూరు, విడపనకల్లు, కూడేరు మండలాల కార్యదర్శులు తలారి మల్లి, డి.సుల్తాన్, రమేష్, నారాయణమ్మ, నాయకులు శ్రీధర్, మల్లేసి, రమణప్ప, శ్రీరాములు, నబిసాహెబ్, హనుమంతు, చక్రధర్, వన్నూరమ్మ, నూర్జహాన్ పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు నేత తమ్మినేని రంగన్న పోరాటం స్ఫూర్తిదాయకం..!

**- ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక సేవా కార్యక్రయాలు**

**- రంగన్న 5వ వర్ధంతి సభలో తనయుడు తమ్మినేని రాజశేఖర్**



కమ్యూనిస్టు పార్టీ దివంగత నేత తమ్మనేని రంగన్న దంపతుల విగ్రహాలవద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, మార్చి 31 ప్రభాత వార్త** : కమ్యూనిస్టు దివంగత నేత ఛాయాపురం తమ్మినేని రంగన్న సేవలు స్ఫూర్తిదాయకమని పలువురు వక్తలు కొనియాడారు. పట్టణంలోని ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రికు రంగన్న జ్ఞాపకార్థం 5వ వర్ధంతి సందర్బంగా శుక్రవారం ఆయన తనయుడు తమ్మినేని రాజశేఖర్ రోగులు కూర్చోవడానికి 5 సిమెంటు బల్లలతోపాటు వీల్ ఛైర్‌ను అందించి శుద్ధనీటి చలివేంద్రాన్ని ప్రారంభించి రోగులు, వారి సహాయకులు, పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్బంగా అక్కడ ఏర్పాటు చేసిన సంస్మరణ సభకు వార్డు సభ్యుడు పి.నిరంజన్‌గౌడ్ అధ్యక్షత వహించగా రంగన్న తనయుడు తమ్మినేని రాజశేఖర్, ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ఎన్.వెంకటస్వామిచౌదరి, రాకెట్లకు చెందిన వైద్యులు డాక్టర్ ఎర్రిస్వామి, ఆమిద్యాల పీఏసీఎస్ ఛైర్మెన్ బి.తేజోనాథ్, మాజీ ఎంపీపీ ఏ.సి.ఎర్రిస్వామి, వైసీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు యం.బసవరాజు, సీనియర్ నాయకులు జె.తిరుపాల్‌శెట్టి, పెద్దవడుగూరు సూర్యనారాయణరెడ్డి, సీపీఐ నాయకులు జె.మల్లికార్జున, కె.చంద్రాయుడు, కె.మనోహర్, తలారి మల్లి, డి.సుల్తాన్, సీపీఎం నాయకులు ఎన్.మధుసూదన్, ఎ.రంగారెడ్డి, బి.జ్ఞానమూర్తి, కె.ఆంజినేయులు, టీడీపీ నాయకులు యేళ్ల తిమ్మప్ప, చాబాల ఎర్రిస్వామి హాజరయ్యారు. ఈ సందర్బంగా వక్తలు మాట్లాడుతూ రాకెట్ల నారాయణరెడ్డి, ప్యాపిలి కోటిరెడ్డి తదితరులతో కలిసి రంగన్న పేదల పక్షాణ భూపోరాటాలు చేశారని కొనియాడారు. నేటితరం కమ్యూనిస్టులు ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. తనయుడు తమ్మనేని రాజశేఖర్ మాట్లాడుతూ రంగన్న పేరుతో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వన్నూరుసాబ్, లెనిన్‌బాబు, కాసుల రామాంజినేయులు, హోతూరు శ్రీధర్, జి.కె.మధు, శ్యామ్‌రావు, శివప్ప, రంగారెడ్డి, ఎర్రిస్వామినాయుడు, ఎ.రఘు, గెన్నే మల్లేసి, షాబుద్దీన్, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రలో పాల్గొన్న కె.సి హరికుమార్



**గుంతకల్లు టౌన్, మార్చి 31 ప్రభాతవార్త** : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో గుంతకల్లుకు చెందిన టిడిపి సీనియర్ నాయకులు కె.సి హరికుమార్ పాల్గొన్నారు. శుక్రవారం యువగళం పాదయాత్ర 56వ రోజు రాప్తాడు నియోజకవర్గం చేరుకున్న సందర్బంగా హరికుమార్ పాల్గొన్నారు. పాదయాత్రకు యువత, ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుండడం హర్షనీయమని ఆయన పేర్కొన్నారు.

పాదయాత్రలో పాల్గొన్న కె.సి హరికుమార్

## ప్రజా సమస్యలను పరిష్కరించాలి -కౌన్సిలర్లు



చైర్‌పర్సన్ మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, మార్చి 31 ప్రభాతవార్త** : ప్రతి నెలా సమావేశం నిర్వహిస్తున్నారే తప్పా ప్రజా సమస్యల పరిష్కారానికి నోచుకోవడంలేదని కౌన్సిలర్లు మూకుమ్మడిగా ధ్వజమెత్తారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ వన్నూర్‌బీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ ప్రజలకు కనీస మౌళిక వసతుల కల్పన చేయలేని దౌర్భాగ్యపరిస్థితిలో తామున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులు అజెండాలో రూపొందిస్తున్నారే తప్పా పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదన్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్‌తో పాటు కమీషనర్ శరత్‌చంద్ర మాట్లాడుతూ ఆయావార్డుల వారిగా సమస్యల పరిష్కారానికి పలు చర్యలు తీసుంటామని హామి ఇచ్చారు. అనంతరం డ్రైనేజి నిర్మాణాలు, తాగునీటి సౌకర్యం కోసం బోర్ల ఏర్పాటు, బిల్లుల చెల్లింపు, తదితర అంశాలపై తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారుల, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## పట్టుబడిన వాహనాలకు బహిరంగవేలం



పోలీసుస్టేషన్‌లో వేలం నిర్వహిస్తున్న దృశ్యం

**గుత్తి, మార్చి 31 ప్రభాతవార్త** : గుత్తి అర్బన్ పోలీసు సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం పలు ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడి మోటర్‌సైకిళ్లకు బహిరంగవేలం నిర్వహించారు. ఈ సందర్భంగా 13 వాహనాలకు వేలం నిర్వహించగా వాటిలో రెండు వాహనాల ధర అధికం కావడంతో వేలందారులు 11 వాహనాలు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపారు. ప్రభుత్వం నిర్దేశించిన ధర 58 వేల రూపాయలు కాగా పోటీదారులు పోటీపడడంతో జిఎస్‌టితో కలిపి 73,986 రూపాయల మేరకు ప్రభుత్వానికి ఆదాయం సమకూరింది. ప్రభుత్వ ధర కంటే అదనంగా 18 శాతం మేరకు ఆదాయం సమకూరినట్లు సిఐ వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సెబ్ సిఐ వరలక్ష్మి, అర్బన్ ఎస్ఐ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ఉద్యమం

**-జెఎసి జిల్లా అధ్యక్షులు దివాకర్‌బాబు**



జెఎసి జిల్లా చైర్మన్ మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, మార్చి 31 ప్రభాతవార్త** : ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, విశ్రాంత, కాంట్రాక్ట మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం దశలవారిగా ఉద్యమాన్ని చేపట్టేందుకు సంసిద్ధులు కావాలని అమరావతి జెఎసి జిల్లా అధ్యక్షులు దివాకర్‌బాబు, కార్యదర్శి షౌకత్‌ఖాన్‌లు పిలుపునిచ్చారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం తహశీల్దార్ మహబూబ్‌బాష అధ్యక్షతన జెఎసి సమావేశాన్ని నిర్వహించగా నల్లబ్యాడ్జీలు ధరించి ఉద్యోగులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11వ పిఆర్‌సిలో అయోమయం నెలకొందని విమర్శించారు. ఇప్పటిదాక ధరలకు అనుగుణంగా డిఎ మంజూరు కాలేదన్నారు. నూతన పిఆర్‌సి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామసచివాలయాల్లో పెండింగ్‌లో వున్న ఉద్యోగుల సర్వీసును క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. పలు సమస్యలపై జెఎసి చేపట్టిన దశల వారి ఉద్యమంలో భాగంగా నేటి నుండి పనివేళల్లో మాత్రమే పనిచేయాలన్న నిబంధనల మేరకు ఉద్యోగులు వర్క్‌టు రూల్ పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెఎసి కోశాధికారి నజీర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సందీప్, విఆర్‌ఒలు, ఆయా శాఖల ఉద్యోగులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.

## గుత్తి బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా మనోహర్‌బాబు



బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా మనోహర్

**గుత్తి, మార్చి 31 ప్రభాతవార్త**

గుత్తి బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా సీనియర్ న్యాయవాది మనోహర్‌బాబు ఆరవ దఫా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం సంఘం కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికల్లో రెండు పోస్టులు మినహా మిగిలిన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎంపికైంది. ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్, కార్యదర్శి సోమశేఖర్, కోశాధికారిగా గంగాధర్‌కుమార్, స్పోర్ట్స్ కార్యదర్శిగా నూర్‌మహమ్మద్, మహిళా ప్రతినిధులుగా కుమారి, వాణిలు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. కాగా ఎన్నికలు జరిగిన విభాగాల్లో ఉపాధ్యక్ష పదవికి పోటీపడిన రామ్మోహన్‌రెడ్డి తన సమీప ప్రత్యర్థి రత్నంపై గెలుపొందారు. అదేవిధంగా లైబ్రరీ కార్యదర్శిగా పోటీ చేసిన రోజారమణి తన ప్రత్యర్థి శిరీషపై గెలుపొందారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతన కార్యవర్గం పేర్కొంది.

## 3 నుంచి వలసలో మారెమ్మ దేవి జలధి ఉత్సవాలు



**అమరాపురం, మార్చి 31 ప్రభాతవార్త** : మండల పరిధిలో వలస గ్రామంలో వెలసిన పురాతన కాలం నాటి వాలస మారమ్మ దేవి దేవాలయం నందు ఈనెల 3 నుంచి 5వ తేదీ వరకు జలధి మహోత్సవ కార్యక్రమాలను వైభవంగానిర్వహిస్తున్నట్లు మారెమ్మ దేవి ఉత్సవకమిటి వారు పేర్కొన్నారు. 3న మారెమ్మ దేవికి జలధిఉత్సవాలు. 4నఅమ్మవారికి తెల్లవారు జామునే జలధిపూజ, ఒడి బియ్యం తోపాటు విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం. 5న దేవి నల్లమ్మ దేవి సామూహిక హారతి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి వసల విరుప సముదద్రం నడలుడం గ్రామానికి చెందిన భక్తులతోపాటు వివిధ ప్రాంతాలకు చెందిన దేవతాల ఉత్సవాల్లో అధిక సంఖ్యలో పాల్గొని జలధి ఉత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

## 3 నుంచి హలుకూరులో గ్రామ దేవతల జాత మహోత్సవం

**అమరాపురం, మార్చి 31 ప్రభాతవార్త** :

మండల పరిధిలో హలుకూరు గ్రామంలో గ్రామ దేవతలు శ్రీ దొడగట్టమ్మ, కరియమ్మ దేవత జాతర ఉత్సవాలను ఈనెల 3వ తేదీ నుంచి 5 తేదీ వరకు వైభవంగా జాతర ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఉత్సవవ కమిటి అధ్యక్షులు పూజారి గురుదేవప్ప, ఉపాధ్యక్షులు హలుకూరు కాంతరాజ్, కార్యదర్శి పేలు బండ రామన్నలు తెలిపారు. 3వ తేదీ జలధి ఉత్సవాలు, గంగాపూజా, దేవి మహత్య నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అరతి ఉత్సవాలు, 5 బూతప్ప సేవాతోపాటు సామాజిక నాటక ప్రదర్శ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఆంధ్రులతోపాటు కర్నాటక ప్రాంతాలతోపాటు భక్తులు, దేవాలయానికి చెందిన భక్తులు, మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల ప్రజలు, హలుకూరు గ్రామ ప్రజలు విజయవంతం చేయాలని వారు కోరారు.

## కంటెంజెన్సీ బిల్లులు కావాలంటే స.హ.చట్టం కింద దరఖాస్తు చేసుకోండి..!

- ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు స్పష్టం చేసిన పంచాయతీ కార్యదర్శి- పాయిఖానా టెండర్‌కు సంబంధించి డిపాజిట్ వెనక్కు ఇవ్వరాదని తీర్మాణం- సంతకాలుచేసి సమావేశాన్ని బహిష్కరించి వెళ్లిపోయిన ఇద్దరు వార్డు సభ్యులు- అత్యవసర సమావేశానికి సగం మంది వార్డు సభ్యులు కూడా హాజరుకాని వైనం


సమావేశంలో పాల్గొన్న సర్పంచ్ మీనుగ లలితమ్మ, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్

**ఉరవకొండ, మార్చి 31 ప్రభాతవార్త :** ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీలో శుక్రవారం సర్పంచ్ మీనుగ లలిత అధ్యక్షతన జరిగిన అత్యవసర సమావేశంలో మరోమారు కంటెంజెన్సీ బిల్లులపై చర్చ జరిగింది. ప్రతి మూడు నెలలకు ఒకసారి జరుగుతున్న పంచాయతీ సమావేశంలో లక్షలాది రూపాయలను కంటెంజెన్సీ ఖర్చుల బిల్లులని పెడుతున్నారని దేనికి ఎంత ఖర్చు పెట్టారో తమకు బిల్లులు చూపాలని ఉప సర్పంచ్ జి.వన్నప్ప కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్‌ను కోరగా టీడీపీకు చెందిన 11వ వార్డు సభ్యుడు యం.రామాంజినేయులు ఆయనతో స్వరం పలికారు. దీంతో స్పందించిన కార్యదర్శి మీరు సమావేశం తరువాత వచ్చి బిల్లులు చూసుకోవచ్చుగాని ఇవ్వడానికి నింబంధనలు ఒప్పుకోవని ఒకవేళ బిల్లులే కావాలంటే సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకుంటే ఇస్తామని వారికి స్పష్టం చేశారు. పంచాయతీలో జరిగిన ఖర్చుల వివరాలను సభ్యులు అడిగితే సమాచార హక్కు కింద దరఖాస్తు చేసుకోమనడం ఏంటని ఇది సరైంది కాదని ఉప సర్పంచ్, వార్డు సభ్యుడు నిరసన తెలిపారు. సమావేశం ప్రారంభం కాగానే 9, 15వ వార్డులకు సంబంధించిన అధికార పార్టీ సభ్యులు చేజాల ప్రభాకర్, వశికేరి మల్లికార్జున వరుసగా 3వ సమావేశంలోనూ హాజరుపట్టిలో సంతకాలుచేసి సమావేశాన్ని బహిష్కరించి వెళ్లిపోవడం విశేషంగా చెప్పాలి. వారు వెళ్లిపోయిన కొద్ది క్షణాల్లోనే అధికార పార్టీకే చెందిన 3వ వార్డు సభ్యురాలు బి.పద్మావతి కూడా వెళ్లిపోయారు. పంచాయతీకు ప్రతిఫల మిచ్చు వ్యాపారములపై 2023-24 సంవత్సరానికి మార్చి 29వ తేదీన జరిగిన టెండర్ల ఆమోదంపై చర్చ జరుగగా పాయిఖానా నుండి సుంకం వసూళ్లకు టెండర్ వేసిన యం.అశోక్ తాను పొరపాటుగా ఆఫ్‌సెట్ ప్రైజ్ కంటే రెట్టింపు మొత్తానికి టెండర్ వేశానని దాన్ని పరిగణిలోకి తీసుకోకుండా టెండర్ దరావత్తును వెనక్కు ఇవ్వాలని అర్జీ పెట్టుకున్నాడని కార్యదర్శి సమావేశం దృష్టికి తెచ్చారు. దీంతో 1వ వార్డు సభ్యుడు డి.శర్మస్ మాట్లాడుతూ టెండర్ పొరపాటుగా వేయడం ఏంటని టెండర్ రద్దు చేసినా దరావత్తు మాత్రం చెల్లించవద్దని సూచించగా మరికొందరు సభ్యులు మద్దతు పలుకగా ఆ మేరకు తీర్మాణం చేశారు. యం.రామాంజినేయులు మాట్లాడుతూ పంచాయతీకు 2020లో జరిగిన టెండర్లలో మేకల, గొర్రెల మార్కెట్ హెచ్చు పాటదారుడిగా ఉన్న ప్రస్తుత ఉప సర్పంచ్ జి.వన్నప్ప పంచాయతీకు ఇప్పటికీ 1.6 లక్షల రూపాయలు బకాయిపడ్డా ఎందుకు ఆయనపై చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. దీంతో కార్యదర్శి మాట్లాడుతూ ఇదివరకే నోటీసు పంపామని నెలలోపు మరో రెండు నోటీసులిస్తామని అయినా స్పందన లేకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. సభ్యుడు డి.శర్మస్ మాట్లాడుతూ రంజాన్ మాసం కొనసాగుతోందని రంజాన్ రోజు ప్రత్యేక ప్రార్థనలకు వెళ్లాలన్నా, మృతులను అంత్యక్రియలకు ఖబరస్తాన్‌కు తీసుకెళ్లాలన్నా ఈర్గా, ఖబరస్తాన్ రోడ్డు అధ్వాన్నంగా ఉందని మరమ్మతులు చేయించాలని కోరగా సభ్యులు తీర్మాణం చేశారు. కాగా సమావేశానికి సగం మంది వార్డు సభ్యులు కూడా హాజరు కాకపోవడం విశేషం.

## వనబోజనాలకు తరలిన గ్రామస్తులు

**బత్తలపల్లి, మార్చి 31 ప్రభాతవార్త :** మండలంలోని గుమ్మళ్లకుంట గ్రామంలో గ్రామస్దులు వనబోజనాలకు వెళ్లారు. శ్రీరామ నవమి పండుగ అనంతరం పలు గ్రామాలలో ప్రజలు వనభోజనాలకు వెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. ఆ కోవలోనే శుక్రవారం మండలంలోని గుమ్మళ్లకుంట గ్రామంలో ప్రజలు వనభోజనాలకు వెళ్లారు. చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా అందరూ ఇళ్లకు తాళాలు వేసి గ్రామ సమీపంలోని పొలాలు వద్దకు వెళ్లి అక్కడే వున్న చెట్లకింద భోజనాలు చేసుకుని సాయంత్రం వరకు గడిపారు. చిన్నారులు, మహిళలు అనే తేడా లేకుండా అక్కడ వున్న చెట్లకు తాడుతో ఊయలలు వేసుకుని ఊగడం చేశారు. సాయంత్రం అందరూ గ్రామం ముంగిట కట్టిన తోరణం కింద నుండి గ్రామంలోకి ప్రవేశించారు. అనంతరం ఆలయాలలో పూజలు నిర్వహించారు.

## గ్యాస్ లీకై మంటలు వ్యాపించి ఇంటిలోని సామాగ్రి దగ్ధం


- రూ. 2.50లక్షలు నష్టం


వస్తువులు కాలిపోవడంతో ఇళ్లంతా నల్లగా మారిన దృశ్యం

**బత్తలపల్లి, మార్చి 31 ప్రభాతవార్త :** మండలకేంద్రంలోని అనంతపురం రోడ్డులోని ఓ ఇంటిలో గ్యాస్ లీకై మంటలు వ్యాపించడంతో ఇంటిలోని సామాగ్రి మొత్తం దగ్ధమైంది. బాధితుడు తెలిపిన వివరాల మేరకు మండలకేంద్రానికి చెందిన ఖాసీంవలి(నన్నా) నాలుగురోడ్ల కూడలిలో టీస్టాల్ నడుపుకుంటూ జీవిస్తున్నారు. శుక్రవారం ఉదయం టిఫిన్ చేసిన అనంతరం ఖాసీంవలి టీస్టాల్‌కు వెళ్లిపోయాడు. భార్య చైతున్‌బీ వంటసామాన్లు శుభ్రం చేసేందుకు ఇంటిబయటకు వచ్చిందన్నారు. ఆ సమయంలో గ్యాస్ పైపు లీకే ఇళ్లంతా మంటలు వ్యాపించాయి. ?ంతలో ఖాసీంవలి కుమారుడు బాబ్‌జాన్ ఇంటిపైనుండి బయటకు వెళ్లేందుకు మెట్లు దిగుతుండగా మంటలను గమనించి వాళ్ల తల్లికి చెప్పడంతో ఇరువురూ గట్టిగా కేకలు వేయడంతో చుట్టు పక్కల వారు వచ్చి మంటలను ఆర్పడంతో పాటు సిలిండర్‌ను ఆపివేశారు. అప్పటికే ఇంటిలోని బియ్యం, రాగులు, బట్టలు, లైటింగ్ వైరు, ఫ్యాను, కూలర్ కాలిపోవడంతో గోడలన్ని నల్లగా మారాయి. మంటలు వ్యాపించిన సమయంలో ఇంటిలో ఎవరైనా వుండివుంటే ప్రాణనష్టం జరిగి వుండేదని, ఎవ్వరూ లేకపోవడం మంచిదయ్యిందని ఊపిరి పీల్చుకున్నారు. కట్టుబట్టలతో మిగిలిన తమను ప్రభుత్వమే ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు. పోలీసులు కసునమోదు చేసుకున్నారు. ఈ ప్రమాదంలో దాదాపు రూ. 2.50లక్షల వరకు నష్టం వాటిల్లిందని బాధితులు తెలిపారు.

## వైసీపీ గూండాల అరాచకం నశించాలి

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.యం.శేఖర్


బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.యం.శేఖర్

**పెనుకొండ, మార్చి 31 ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైఎస్ఆర్‌సిపి అరాచకం నశించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిఎం.శేఖర్ అన్నారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అమరావతి రైతులు 1200 రోజుల దీక్షకు సంఘీభావం తెలిపి తిరిగి వస్తున్న బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్ కారుపై వైఎస్ఆర్‌సిపి శ్రేణులు చేసిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇలాంటి నీతి మాలిన చర్యలు చేయడం హేయమైన చర్య అని, వైకాపా ప్రభుత్వం రాజకీయ కార్యదర్శిపైనే దాడికి పాల్పడటం చూస్తుంటే రాష్ట్రం పూర్తిగా గూండాల రాజ్యంగా మారిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇక సామాన్య ప్రజల మాన ప్రాణాలకు రక్షణ ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. ప్రశాంతమైన ఆంధ్రప్రదేశ్‌ను రౌడీ రాజ్యంగా చేయాలని వైకాపా శ్రేణులు చూస్తున్నారు. ఈ చర్యని బిజెపి తీవ్రంగా ఖండిస్తోందన్నారు. దీనికి తగిన మూల్యాం చెల్లించుకోక తప్పదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.

## ఎమ్మెల్యే శంకర్‌నారాయణ చదువుకున్న అజ్ఞాని

- సొంత పార్టీ నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టించిన ఘనత నీది
- నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర విజయవంతం
- తేదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ


సమావేశంలో మాట్లాడుతున్న సవితమ్మ, టీడీపీ నేతలు

**పెనుకొండ, మార్చి 31 ప్రభాతవార్త :** పెనుకొండ ఎమ్మెల్యే శంకర్ నారాయణ చదువుకున్న అజ్ఞాని అని తెలుగుదేం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మళ్లీ నీకు సవాల్ విసురుతున్న నేను పక్కా లోకల్ నా వ్యాపారాలు పక్కా లీగల్ అని ఎమ్మెల్యే శంకర్ నారాయణకు సవాల్ విసిరారు. సొంత పార్టీలోనే వ్యతిరేకత రావడంతో మైండ్ దొబ్బి ఏమి మాట్లాడుతున్నాడో అతనికే అర్థం కావట్లేదన్నారు. ఐదు రోజులుగా పెనుకొండ నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర విజయవంతమైందన్నారు. లోకేష్ పాదయాత్ర విజయవంతం అవ్వడంతో వైసీపీలో వణుకు పుట్టింది అన్నారు. నాలుగేళ్లుగా వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలతో ప్రజల విసిగిపోయి పెద్ద ఎత్తున యువత మహిళలు పాల్గొని తమ సమస్యలను లోకేష్‌కు విన్నపించారన్నారు. నన్ను డీజిల్ దొంగ అంటున్నారు. అధికారంలో ఉన్నది నువ్వా నీ పార్టీ నే నీకు దమ్ము దైర్యం ఉంటే నిరూపించు అని మండి పడ్డారు. నిన్ను ఎన్నుకున్న నియోజకవర్గ ప్రజలకు ఏం చేయాలో ఆలోచించు అని హితవు పలికారు. నీ వైసీపీ కార్యకర్తలు, నాయకులను కేసులు పెట్టించిన ఘనత నీది నువ్వా నా గురించి మ ఆట్లాడేది శంకర నారాయణ అంటూ ధ్వజమెత్తారు. నేను సవాల్ విసురుతున్నది ఎమ్మెల్యే శంకర్ నారాయణకి ఎటువంటి అవినీతి అక్రమాలు చేయని ద్వితీయశ్రేణి వైసిపి నాయకులకు కాదు నాకు సమాధానం చెప్పాల్సింది ఎమ్మెల్య శంకర్ నారాయణ అని అన్నారు. వైసీపీ పార్టీ కార్యకర్తలు సైతం యువగళం పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం నారా లోకేష్‌కు పలు సమస్యలు విన్నవించారు. అధికారంలోకి రాగానే అన్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు అన్నారు. మహిళలు, యువతకు అన్ని విధాలుగా ప్రాధాన్యత ఇస్తామన్నారు. మా పార్టీలో ఎలాంటి విభేదాలు లేవు మీలాగా మా పార్టీలో ముఖ్య నాయకులు వచ్చినప్పుడు మీ మీద చెప్పులు విసిరిలేదని ఎ ద్దేవా చేశారు. సొంత పార్టీ కార్యకర్తలు, నాయకులే చెప్పులతో వేయించుకున్నా మీకు సిగ్గు రాలేదా శంకర్ నారాయణ అంటూ మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సరస్వతి పూజ కార్యక్రమం


సరస్వతి పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**గుడిబండ, మార్చి 31 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పిసి గిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సరస్వతి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిడిఓ రామారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు బాగా రాసి ఉత్తీర్ణత సాధించి ఉపాధ్యాయులకు, పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. అలాగే బైరేపల్లి గ్రామానికి చెందిన పాఠశాల పూర్వ విద్యార్థి ఈరచిక్కప్ప కుమారుడు తిప్పేష్ విద్యార్థులందరికీ అట్టలు, పెన్నులను అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ నాగప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జూదం ఆడుతున్న రెండు గ్రామాల్లో దాడులు..17 మంది అరెస్టు


**అగళి, మార్చి 31 ప్రభాతవార్త :** ఎస్ఐ లావణ్య గత 10 రోజులుగా ప్రత్యేకంగా పేకాట జూదం ఆడుతున్న వారిపై సిబ్బందితో కలిసి దాడులు నిర్వహిస్తోంది. ఉగాది పండుగ సందర్భంగా కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన అగళిమండలంలో జూదంఆడటం అలవాటుగామారింది. దీన్ని తప్పించాలన్న ఉద్దేశ్యంతో ఎస్ఐ లావణ్య ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. కూలీలు, రైతులు జూదానికి అలవాటు పడితే.. సంపాదించిన డబ్బును అందులో పోగొట్టుకుని పిల్లా పాపలకు ఏమీ ఇవ్వకుండా వారు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుందుని ఎస్ఐ లావణ్య ముందు జాగ్రత్తగా గత 10 రోజులుగా విస్తృతంగా దాడులు చేస్తోంది. ఇప్పటికే మండలంలో జూదం ఆడుతున్న వివిధ గ్రామాల్లో 50 మంది దాకా అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. కదిరేపల్లి గ్రామంలో పేకాట జూదం ఆడుతున్న 8 మందిని అరెస్టు చేసి వారి నుంచి 3050 రూపాయలను ఇరిగేపల్లి గ్రామ పొలిమేర్లలో పేకాట జూదం ఆడుతున్న 9మందిని అరెస్టుచేసి 2,490రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ లావణ్య తెలిపారు. మండలంలో జూదం అనేది కానరాకుండా చేయాలన్న ఉద్దేశ్యంతో ఈ దాడులు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఉపాధ్యాయులు ఉదారత


హాజరయ్యే విద్యార్థులకు పెన్నులు, స్కెచ్ బాక్సులను ఇస్తున్న దృశ్యం

**అగళి, మార్చి 31 ప్రభాతవార్త :** ఏప్రిల్ 3వ తేది నుంచి టెన్త్ పబ్లిక్ పరీక్షలు జరుగుతాయి. అందుకు అగళి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గురు సిద్ద మూర్తి అధ్యక్షతన ప్రత్యేకంగా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఇంగ్లీష్ ఉపాధ్యాయులు అబ్దుల్ ఖాదర్, సైన్స్ ఉపాధ్యాయులు పవన్‌కుమార్, ఆర్ట్ టీచర్ ఓబులేసులు పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పెన్నులు, స్కెచ్ బాక్సులు, ప్యాడ్స్, స్కేల్, పెన్సిల్, లబ్బర్లను విద్యార్థులకు ఉదారంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పిడి సంజీవరాయుడు పాల్గొన్నారు.

## నెల్సన్ మండేలా శాంతి పురస్కారం అందుకున్న జాబిలి


జాబిలి చాంద్ బాషా

**పెనుకొండ, మార్చి 31 ప్రభాతవార్త :** పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు, కవి, సమాజ సేవకుడు జాబిలి చాంద్ బాషా నెల్సన్ మండేలా శాంతి పురస్కారం అందుకున్నారు. 20 ఏళ్ల నుంచి సాహితీ సామాజిక సేవలో చురుకుగా పాల్గొంటూ విద్యార్థులకు, యువతకు ఉపయోగకరమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సమాజానికి స్ఫూర్తి దాయకంగా మతసామరస్య కార్యక్రమాలను చురుకుగా పాలొ ంటూ.. సమాజంలో శాంతి వాతావరణాన్ని పెంపొందించుటకు పాటుపడుతున్నారు. శ్రీ సత్యసాయి జిల్లా రచయితల సంఘం అధ్యక్షులుగా రచయితగా, సాహితీ విమర్శకుడిగా, సమాజానికి సేవచేస్తున్న జాబిలిని ప్రోత్సహిస్తు మనం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.చక్రవర్తి నెల్సన్ మండేలా శాంతి పురస్కారం సర్టిఫికెట్‌ను ఆన్‌లైన్ వేదిక ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా జాబిలి మాట్లాడుతూ.. ఈ పురస్కారం నాకు మరింత బాధ్యతలను పెంచిందని, ప్రపంచానికి ఆదర్శమైన నెల్సన్ మండేలాను స్ఫూర్తిగా తీసుకుని మరింతగా సామాజిక సేవా కార్యక్రమాలతో సమాజంలో శాంతి స్థాపనకు కృషి చేస్తానన్నారు.

## బూదగవిలో వైభవంగా శ్రీ ఆంజినేయస్వామి రథోత్సవం

- స్వామివారికి ప్రత్యేక పూజల నిర్వహణ


శ్రీ ఆంజినేయస్వామి రథోత్సవం దృశ్యం

**ఉరవకొండ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** మండల పరిధిలోని బూదగవి గ్రామంలో వెలసిన శ్రీ ఆంజినేయస్వామి రథోత్సవ కార్యక్రమం శ్రీ శోభకృత్ సంవత్సరం చైత్ర శుద్ధ దశమి శుక్రవారం ఉదయం వైభవంగా జరిగింది. శ్రీరామ నవమి పర్వదినం గురువారం నుండి ప్రారంభమైన ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు శ్రీ సీతారాముల కళ్యాణం వైభవంగా జరుగగా ఉదయం ప్రత్యేకంగా శోభాయమానంగా తీర్చిదిద్దిన రథంలో మేళతాళాల మధ్య శ్రీ ఆంజినేయస్వామి ఉత్సవమూర్తిని తీసుకొచ్చి కొలువుదీర్చిన అనంతరం రథాన్ని పూజల నిర్వహించి నమో ఆంజినేయ అంటూ భక్తులు రదజాన్ని లాగారు. ఉదయం ఆలయం నుండి సమీపంలోని శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయం వరకు రథాన్ని లాగగా సాయంత్రం ఆలయం చుట్టూ రథాన్ని లాగి యధాస్థానానికి చేర్చడంతో ఉత్సవం ముగిసింది. ఉదయం శ్రీ ఆంజినేయస్వామి మూలవిరాట్‌కు విశేష అభిషేకాలు, పూజలు నిర్వహించగా ప్రత్యేక పూజలు, రథోత్సవ కార్యక్రమాల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## కర్నాటక ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దులో 9 చెక్‌పోస్టులు

-పాల్తూరు చెక్‌పోస్టు తనిఖీ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి-కర్నాటక సరిహద్దు జిల్లా పోలీసుల సమన్వయంగా పనిచేయాలని సూచన


జిల్లా సరిహద్దులోని పాల్తూరు చెక్‌పోస్టును తనిఖీ చేస్తున్న జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి

**ఉరవకొండ, మార్చి 31 ప్రభాతవార్త :** కర్నాటక రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్యే ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దుల్లో 9 చెక్‌పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ ఫక్కీరప్ప కాగినెల్లి తెలిపారు. శుక్రవారం ఉదయం ఆయన ఉరవకొండ రూరల్ పోలీస్ సర్కిల్ పరిధిలోని విడపనకల్లు మండలం జిల్లా సరిహద్దులోగల పాల్తూరు చెక్‌పోస్టును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. కర్నాటక రాష్ట్రంలోని సరిహద్దు జిల్లాలైన బళ్లారి, చిత్రదుర్గం, టుంకూరు పోలీసుఅధికారులతో సమన్వయంచేసుకొని పనిచేయాలన్నారు. జిల్లానుండి కర్నాటకలోకి అక్రమంగా డబ్బు,మద్యం, మారణాయుధాలు, పేలుడు పదార్థాలు ఇతరత్రా వెళ్లకుండా నిరంతరం నిఘా కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతోపాటు గుంతకల్లు డీఎస్పీ యు.నరసింగప్ప, పాల్తూరు ఎస్ఐ జి.రామచంద్రయ్య ఉన్నారు.

## ఓవర్‌టేక్ చేయబోయి ఆటో-లారీ-కారు ఢీ

- పట్టణానికి చెందిన ఐదుగురు కూలీలకు గాయాలు


లారిను వెనుకవైపు నుండి ఢీకొన్న ఆటో

**ఉరవకొండ, మార్చి 31 ప్రభాతవార్త :** పట్టణ శివారు హెచ్‌పీ పెట్రోల్ బంకువద్ద అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో




ప్రమాదంలో గాయపడిన వారి దృశ్యాలు

శుక్రవారం మధ్యాన్నం ఓవర్ టెక్ చేయబోయి ఆటో-లారీతోపాటు కారు ఢీకొన్న ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న ఉరవకొండ పట్టణానికి చెందిన ఐదుగురు కూలీలు గాయపడ్డారు. పోలీసుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే..ఉరవకొండ పట్టణంలోని పాతపేటకు చెందిన వ్యవసాయ కూలీలు ఆమిద్యాల గ్రామంలో మిరప పంట కోతకు వెళ్లి తిరిగి ఆటోలోనే (నంబర్ ఏపీ02 వై 2065) ఉరవకొండకు వస్తుండగా అనంతపురం వైపు నుండి బళ్లారి వైపుకు వెళుతున్న లారీ (నంబర్ డీడీ 01సి 9509) ఆటోను ఓవర్‌టెక్ చేయగా అదే సమయంలో ఆటో కూడా వేగం తగ్గకపోగా ముందువెళుతున్న లారీను ఆటో వెనుకవైపు నుండి ఢీకొంది. ఈక్రమంలోనే వాటి వెనకాలే వస్తున్న కారు సైతం లారీకు స్వల్పంగా ఢీకొంది. దీంతో ఆటోలో వస్తున్న కూలీలు నాగిరెడ్డి, వన్నూరప్ప తీవ్రంగా గాయపడగా ఎర్రమ్మ, పద్మావతి, సుభాషిణిలకు స్వల్పగాయాలయ్యాయి. దీంతో స్థానికులు వారిని ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించగా ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం తీవ్రంగా గాయపడిన వారిని మెరుగైన చికిత్స నిమిత్తం జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటనపై వివరాలు సేకరించారు.

## 4 వీలర్ డ్రైవర్లు ఓనర్లు ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రిలో అన్నదానం


రోగులకు అన్నం వడ్డిస్తున్న డ్రైవర్లు

**మడకశిర మార్చి 31 ప్రభాతవార్త;** రంజాన్ ఉపవాస దీక్షలో భాగంగా శుక్రవారం అధ్యక్షుడు సంజీవగౌడ ఆధ్వర్యంలో 4వీలర్ డ్రైవర్లు ఓనర్లు స్థానిక మసీదులో మన్నాన్, సిక్బత్, దాదు, అతావుల్లా, సైఫుల్లా, శంకరగల్లు నజీర్, అస్లాంభాష సహకారంతో ముస్లీం సోదరులకు 1 మూట బియ్యాన్ని 8కెజీల చికెన్‌ను అందించారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో శ్రీనివాసులు, నంద, నరేంద్ర, మారుతిల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కె.రవి, గౌరవాధ్యక్షుడు ఈరప్ప, సెక్రెటరీ సైఫుల్లా, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాసులు, కోశాధికారి చెట్లుసోము పాల్గొన్నారు.

## రైలునుండి జారి పడి వ్యక్తి మృతి

**గుత్తి, మార్చి 31 ప్రభాతవార్త** కర్నూల్ జిల్లాకు చెందిన ఓ వ్యక్తి ఉపాధి నిమిత్తం కడపకు రైలులో ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు జారిపడి శుక్రవారం మృతి చెందాడు. పత్తికొండ మండలం జూటూరు గ్రామానికి చెందిన రంగస్వామి (33) అనే వ్యక్తి రైలులో ప్రయాణిస్తుండగా కర్నూల్ గేటు సమీపంలో ప్రమాదవశాత్తు జారిపడి సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. ఈ సంఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రైలునుండి పడి మృతి చెందిన దృశ్యం



## రైతు ఉత్పత్తి దారుల ప్రత్యేక సమావేశం


సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

**అగళి, మార్చి 31 ప్రభాతవార్త :** ఎఫ్‌పిజి సభ్యుల సమావేశం మండల రైతుల ఉత్పత్తి దారుల సమాఖ్య ఏర్పాటు మండల కేంద్రంలోని డిఆర్‌డిఏ ఐకెపి కార్యాలయంలో ఏపిఎం సురేష్ అధ్యక్షతన జరిగింది. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్, ఎఫ్‌పిఓ పతాధికారులను కూడా ఈ సమావేశంలో ఎంపిక చేసినట్లు ఎపిఎం సురేష్ ఎఫ్‌పిజి సిసి రామాంజినేయులు తెలిపారు. వీరు రైతు ఉత్పత్తి గురించి వాటి అమ్మకం ధరల గురించి సభ్యులతో నిరంతరం సమావేశం జరిపి, రైతులకు వివరిస్తామని తెలిపారు.

## న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా గోవర్ధన్‌రెడ్డి


వైసి.గోవర్ధన్‌రెడ్డి

**మడకశిర మార్చి 31 ప్రభాతవార్త;** న్యాయవాదుల ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన న్యాయవాదుల సంఘం ఎన్నికలలో అధ్యక్షుడిగా వైసి.గోవర్ధన్‌రెడ్డి మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా ఫలారం లోకేష్, సెక్రెటరీగా బివి.విజయ భాస్కర్‌రెడ్డి, జాయింట్ సెక్రెటరీగా ఎస్‌పి. బాబునాయక్, కోశాధికారిగా సికె.హనుమంతరాయుడు మరియు లైబ్రెరీ ఇంఛార్జ్‌గా జి,కృష్ణమూర్తిలను ఎన్నుకొన్నారు. అనంతరం అధ్యక్షుడు వైసి.గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ కక్షిదారులకు న్యాయం చేయడమే తన లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. అలాగే న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తానని హామి ఇచ్చారు. న్యాయవాదుల సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## గుండెపోటుతో చిన్నారి మృతి


మాహిర్ (ఫైల్‌ఫోటో)


మృతి చెందిన చిన్నారి మాహిర్

**శ్రీసత్యసాయి జిల్లా (వైద్యం), మార్చి 31, ప్రభాతవార్త** మండల కేంద్రమైన కొత్తచెరువులో అభం శుభం తెలియని ఓ చిన్నారి గుండెపోటుతో ఆకస్మికంగా మృతిచెందిన సంఘటన చోటు చేసుకుంది. చిన్నారి తల్లిదండ్రులు, బంధువులు అందించిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తచెరువులో మేదర వీధికి చెందిన ఆరీఫ్, ఫిర్దోస్‌ల సంతానమైన చిన్నారి మాహిర్(4) అనే బాలుడు ఆడుకుంటూ ఆడుకుంటూ ఒక్కసారిగా కుప్పకూలి పోవడంతో వెంటనే స్పందించిన తల్లిదండ్రులు బాలుడిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రికి చేరే సమయానికే బాలుడు మృతి చెంది ఉన్నట్లు ఆసుపత్రి వైద్యులు తెలియజేశారన్నారు. కాగా, బాలుడి మృతికి శరీరంలో అధిక శాతం కోలెస్ట్రాల్ ఉండడమే కారణమని వైద్యులు తెలిపినట్లు పేర్కొన్నారు.

## సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

**శ్రీసత్యసాయిజిల్లా(వైద్యం),మార్చి 31, ప్రభాతవార్త**


సీజనల్ వ్యాధులపై ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ కంళ్యాయంవప్ప నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం ఎనుములపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీజనల్ వ్యాధులు, వడదెబ్బ, ధూమపానం, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై ఆరోగ్య శాఖ సిబ్బందికి సూచనలు ఇస్తూ అవగాహన కల్పించారు. ప్రజలు ఆరోగ్యవంతమైనజీవనం సాగించాలంటే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత శుభ్రత, పౌష్టికాహారం, వ్యాయామం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని తెలిపారు. అనంతరం వడ దెబ్బ సోకడానికి గల కారణాలు, వాటి నివారణ, వాటి చికిత్స తెలియజేసే గోడపత్రికలను ఆవిష్కరించారు. డ్రైడే ఫ్రైడే పాటించి జ్వరాల బారిన పడకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నగేష్, ఎఎంఓ లక్ష్మినాయక్, పిహెచ్ఎన్ లలితకుమారి, ఎస్‌యుఓ రమణయ్య, సూపర్‌వైజర్ నాగరత్న,డిసిఎం త్రిలోక్‌నాథ్,ఆ రోగ్య కార్యకర్త సుహాసిని, ఆశా కార్యకర్త అమృత తదితరలు పాల్గొన్నారు.

## ప్రజాసేవసంఘం నూతన కమిటీ ఎన్నిక


నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్న దృశ్యం

**గుంతకల్లు టౌన్, మార్చి 31 ప్రభాతవార్త :** ఎస్‌సి, ఎస్‌టి, బిసి, ముస్లింమైనార్టీల ప్రజాసేవసంఘం నూతన కమిటీని శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా షేక్ఆలంనవాజ్, ప్రధాన కార్యదర్శిగా ఎం.మహేంద్ర, కార్యవర్గ కార్యదర్శిగా పప్పూరు బాష, ప్రధాన సలహాదారుడుగా జి.మల్లికార్జున, ఉపాధ్యక్షులుగా పి.నరసన్న, సి.రామాంజినేయులు, సహాయ కార్యదర్శులుగా షేక్‌జిలాన్, బి.రాధాకృష్ణ, కోశాధికారిగా కె.రామచంద్రతో పాటు మరో 20 మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల వారికి ప్రజాసేవసంఘం అండగా వుంటుందని వారు పేర్కొన్నారు.

## ప్రతిభావికాస్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

**గుంతకల్లు టౌన్, మార్చి 31 ప్రభాతవార్త :** భారతీయ సాంస్కృతిక సేవాసమితి ఆధ్వర్యంలో గత మూడు రోజుల క్రితం స్థానిక భ్రమరాంబిక పాఠశాలలో నిర్వహించిన హనుమాన్‌చాలీసా, వకృత్వపు పోటీల్లో ప్రతిభావికాస్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపి ప్రథమ స్థానం కైవశం చేసుకున్నారు. పట్టణంలోని పలు పాఠశాలల విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందచేశారు. మొదటి స్థానంలో గెలుపొందిన విద్యార్థులకు శుక్రవారం పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ జిఎన్ వెంకటేష్, ట్రెజరర్ డాక్టర్ పత్తి హిమబిందు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మాలతి, ఉపాధ్యాయులు నాగరాజు, నాగవేణి, తదితరులు పాల్గొన్నారు.

